# శుద్ధమనస్సాక్షిగల క్రైస్తవుని అతిశయం

## (Christian's Boast of a Clean Conscience)

**లేఖన భాగం:** 2 కొరింథీ. 1:12-7:16.

### ఉపోద్ఘాతం

పౌలు ఈ వాక్య భాగంలో అతను సంఘము తలిసున్న ఉద్రేక దృశ్యములో పలు జీవ సూత్రాలను తెలియజేసాడు. ఈ పాఠం యొక్క పేరు కూడా ఆ సూత్రాలలో ఒకటి. వాటిలో మిగిలినవి తరువాత పాఠాలలో చూపబడతాయి. మనం ఆ నాటకాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరత ఉంది, కాని మన స్వంత శుద్ధమైన మనస్సాక్షిని గూర్చి ప్రతి ఒక్క క్రైస్తవుడు అతిశయించ గలగడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకునే ఉద్దేశంతో మాత్రమే ఆ నాటకాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంది.

గత పాఠంలోని వాక్య భాగం క్రీస్తు శరీరమందలి సహవాసం కోసం ప్రాథమిక నైతిక సూత్రాలను తెలియపర్చింది. ప్రతిఫలంగా, లోపటివారు మరియు వెలుపటి వారైన ప్రజలు శ్రమపడి ఆదరణ పొందే సూత్రం పై ఈ పాఠం కొరకైన వాక్య భాగం నిర్మించబడింది (1 కొరింథీ. 5:12). "కనికరము చూపు తండ్రి మరియు ఆదరణ అనుగ్రహించు దేవుడు" అనే శక్తివంతమైన వేదాంతం విశ్వాసం యొక్క ప్రతి అడుగులో ఒక్కొక్క క్రైస్తవునితో ఉండటం వలన సాధారణంగా క్రైస్తవులు తమ శుద్ధ మనస్సాక్షులను గురించి ఎందుకు అతిశయిస్తారో తెలుస్తుంది. ఉండటం అనే విషయానికొస్తే, ఒకవేళ మన మనస్సాక్షి శుద్ధంగా ఉండకపోతే, దేవుని పరిశుద్ధాత్మ మనతో ఉండడు. మనం మహిమ నుండి అధిక మహిమకు అభివృద్ధి చెందుతున్న సమయంలో మనం నేర్చుకునే అనుభవాలయందు మన సృష్టికర్తయైన దేవుడు మనల్ని ఆదరిస్తాడు.

> *ప్రభువే ఆత్మ. ప్రభువు యొక్క ఆత్మ యెక్కడనుండునో అక్కడ స్వాతంత్ర్యమునుండును.*
> *2 కొరింథీ. 3:17.*

> *మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక క్షణమాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు.*
> *2 కొరింథీ. 4:17, 18.*

> *వెలి చూపు వలన కాక విశ్వాసము వలననే నడుచుకొనుచున్నాము గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగి యుండియు, ఎల్లప్పుడు ధైర్యముగలవారమైయున్నాము.* *2 కొరింథీ. 5:7, 8.*

> *మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుటలేదు గాని, హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడు వారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై మీకు అతిశయ కారణము కలిగించు చున్నాము.* *2 కొరింథీ. 5:12.*

పైన చెప్పబడిన దైవత్వం యొక్క పవిత్రపరచు అభ్యాసం ఒక్కొక్క క్రైస్తవుని యొక్క అదృశ్యమైన ఆత్మ (స్వభావం) కోసమై వుంది. మన ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చెను. ఆదాము శరీరము వంటి శరీరాలలో అది ఉంచబడినప్పటికీ, దాని మార్గంలో ఆయనకు బిడ్డగా వెనక్కి వెళ్లటం జరుగుతుంది (ప్రసంగి 12:7; 2 కొరింథీ. 6:17, 18). మన ప్రతి ఒక్కరిలో ఉన్న ఈ ఆత్మ మన ప్రస్తుత "స్వభావం"గా అభివృద్ధి చెందింది. పవిత్రపరచబడటం అంటే లోక సమాజం మనము సొంతగా ఆలోచించి నేర్చుకొనక ముందు మన పైన "మోపిన" ప్రాచీన స్వభావాన్ని తీసివేసుకుని దేవుని నిత్యరాజ్యంలోని జీవం ప్రకారం నవీన స్వభావాన్ని ధరించుకునే అభివృద్ధి ప్రక్రియగా వుంది (ఎఫెసీ. 4:22-24). పరిశుద్ధాత్మున్ని సన్నిధి చేత "క్రీస్తునందు" దేవుడు మనతో ఉన్నాడు (గలతీ. 5:16-26).

మన గత పాఠంలో నుండి నిర్వహించాల్సిన ఒక సూత్రం ఏమిటంటే శ్రమ మరియు ఆదరణ అనేవి క్రైస్తవులందరి కోసం వున్నాయి. కొరింథీయులతో పౌలు తనకున్న సంబంధాన్ని వివరించే సందర్భంలో సంఘం కోసం తన శ్రమ మరియు ఆదరణను ఉపయోగించినప్పటికీ, ఆ సూత్రం సంఘములో ప్రతి సభ్యుని కోసమై వుంది (2 కొరింథీ. 1:7). అది నేడు సంఘంలో ప్రతి ఒక్క సభ్యుని కోసం వుంది. పౌలు ఒక శక్తివంతమైన విధానంలో సేవ చేసాడు, కాని అతని శరీరం గాయపడి, దూషించబడి, బాధ నొంది, ఆకలి గొన్నది మరియు అలసిపోయింది. క్రైస్తవులు సేవలో అనుభవించినట్లు యేసుక్రీస్తు కూడా బాధను అనుభవించాడు. 2 కొరింథీ. 4:7-12లో "మీలో జీవమును కార్యసాధకము"వుతుంది అని పౌలు తన ఆలోచనను ఎలా ముగించాడో దయచేసి గమనించండి. భూమి మీద ఉండగానే రాజ్యంలోని జీవితాన్ని అనుభవించడానికి దేవుని పిల్లల కోసం యేసు మరియు అపొస్తలులు పని చేసారు, కాబట్టి, "కృప యెక్కువ మంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపజేయులాగున, సమస్తమైనవి మీ కొరకై యున్నవి" (2 కొరింథీ. 4:13). **1 కొరింథీ. 1:3-7లో విస్తరింపజేయుట అనేది మన కోసం ముఖ్య ఆలోచనగా ఉంది.** శ్రమ మరియు శ్రమనుండి ఆదరణ అనే వైఖరి మనలోనుండి విస్తరింపబడక ముందు అది మన వ్యక్తిత్వాలలో ఉద్రేకముగా మారాలి.

మన ప్రతి ఒక్కరిలో దేవుడు సృష్టించిన మన స్వాభావిక కోరికల కోసం మనం సంతృప్తిని వెదుకుతున్నాం మరియు క్రైస్తవుని గెలుపు కోసం యేసుక్రీస్తు సూత్రాలను అనుగ్రహిస్తున్నాడు. మన వ్యక్తిత్వం మరియు శీలము అనేవి మన గెలుపు ఓటముల చుట్టూ అభివృద్ధి చెందుతాయి.

కొండమీద ప్రసంగంలో యేసు తెలియజేసిన వైఖరుల జాబితాను మనం గనుక విశ్వాసంతో అంగీకరించి వాటిని సాధకం చేస్తే, అప్పుడు మనం దేవుని యొక్క బలంగల సంతోషకరమైన బిడ్డలమవుతాం (మత్తయి 5:3-10; 7:24). సంతోషకరమైన క్రైస్తవులు సంతోషంగాలేని ప్రజలకు ఉప్పు మరియు వెలుగైయున్నారు. అలాంటి ప్రజలు తాము నేర్చుకునే సాధకాలలో మనం వారిని ఆదరించే నిమిత్తం వారికొరకు శ్రమపడటం మనకు ఆధిక్యత. ఇలా చేయడమే ప్రేమ. ఈ రీతిగా మనలో ప్రతి ఒక్కరూ ప్రేమను వృద్ధి చేసుకుంటారు. ఈ విధంగా మనం దేవుణ్ణి తెలుసుకుని మనం తిరిగి జన్మించామని తెలుసుకుంటాం (1 యోహాను 4:7). క్రైస్తవులు ఆదరించడానికి చేసే ప్రయత్నంలోని ప్రేమ కార్యాలు నిజాయితీ గలవని వారు ఆదరించే ప్రజలు తప్పక తెలుసుకోవాలి. **ఇదే ఈ పాఠంలో చెప్పబడు తుంది.**

## పాఠం

2 కొరింథీ. 1:12లో ఉన్న గ్రీకు మూల పదాలకు W.E. Vine's Greek Dictionary (వైన్స్ గ్రీకు డిక్షనరీ) నుండి నిర్వచనాలు తీసుకోబడ్డాయి:

మా **అతిశయ**మేదనగా. ఇది *కవుకెసిస్* అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. ఇది ఇంగ్లీషు ASV లో "మహిమపరచబడటం" అని KJV లో "ఆనందించటం" అని తర్జుమా చేయబడింది. మంచి చెడు రెండు విధాలుగా అది వాడబడింది. ఈ వాక్య భాగంలోను మరియు 2 కొరింథీ. 1:14; 5:12; 7:14లోను అది మంచిగా వాడబడింది. 2వ భాగంలో 2 మరియు 3 పాఠాల్ని చూడండి. 1 & 2 కొరింథీ పత్రికల్లో *కవుకావొమై* అనే పదాన్ని "సాంకేతిక పదం"గా పౌలు ఎలా వాడాడో అర్థం చేసుకుంటారు.

మా మనస్సాక్షి సునైడెసిస్ అనే పదం *సన్* అనగా **తో** మరియు *ఒడియా* అనగా **తెలుసుకోవడం** అనే వాటి నుండి తయారయ్యింది. అక్షరార్థంగా చెప్పాలంటే ఒకదానితో తెలుసుకోవడం; సాక్ష్యం అనేది మనస్సాక్షి చేత ఒకని ప్రవర్తనకు మోపబడుతుంది. మన ఆత్మ మనల్ని పరీక్షించగలదు మరియు మనల్ని తెలుసుకోగలదు (1 కొరింథీ. 2:11; 2 కొరింథీ. 13:5). "మన మనస్సాక్షి సాక్ష్యమిస్తుంది" (2:12). సంఘ మనస్సాక్షి పట్ల పౌలు తన పరిచర్యను మెచ్చుకున్నాడు (2 కొరింథీ. 4:2; 5:11).

**పరిశుద్ధత**తోను. గ్రీకు, *హెప్లొటెస్.* ఇది నామ వాచకం. దాపరికం లేకుండా లేదా స్వంతంగా తేటమైన దానిని వెదకడం. ఇది ఇంగ్లీషు KJV బైబిల్లో నిరాడంబరం అని తర్జుమా చేయబడింది (**పరిశుద్ధత**కు చాలా సాధారణంగా వాడబడే గ్రీకు పదం *హగియాస్‌మోస్.* రోమా 6:19, 22 చూడండి. ఈ లేఖన భాగంలో ఉన్నది ఈ గ్రీకు పదం కాదు). హెప్లొటెస్‌కు మూలం హప్లూస్, ఇది ఒక క్రియా విశేషణం. ఇది మత్తయి 6:22లో యేసు వాడిన పదం-"నీకన్నుతేటగాఉండిన యెడల."

నిష్కాపట్యముతోను. *ఎయిలిక్రినెయా,* స్పష్టత, పవిత్రత (నైతిక మరియు నీతి శాస్త్ర పవిత్రత). దేవుడు కలిగియున్న ఒక గుణ లక్షణం. ఇది KJV బైబిల్లో **దైవ పవిత్రత** అని తర్జుమా చేయబడింది.

*మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానమునను సరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధత తోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటి మనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమి చ్చుటయే. 2 కొరింథీ. 1:12.*

అంతరంగ పురుషునిలోని మానవ సామర్థ్యాలలో ఒకటిగా మనస్సాక్షి పనిచేసే విధానాన్ని పూర్తిగా అభినందించే నిమిత్తం, ఆదాము నిబంధనను అతిక్రమించిన తర్వాత ఒక పరిపక్వతగల మనస్సాక్షి పనిచేసే విధానానికి సంబంధించిన మంచి అవగాహన మనకు అవసరం అయ్యింది. మనం అంతా మంచి చెడల తెలివిని కలిగియుండేలా అతడు కారణమయ్యాడు. ఇది పరిపక్వతగల ప్రజల మనస్సాక్షిని పని చేసేలా చేసింది. దయచేసి 4వ భాగం, రెండవ పాఠాన్ని తిరిగి చూడండి.

ఈ పాఠంలో మన ఆసక్తి ఏమిటంటే ఒక క్రైస్తవుని యొక్క **యదార్థత**యైయున్నది. దీని అర్థమేమిటంటే, మనం చేయాలనుకుంటున్న దానిని గూర్చి మాట్లాడేటప్పుడు, మానవ రూపేణా సాధ్యమైతే మనం ఎవరితోనైతే మాట్లాడుతున్నామో వారు అది జరుగుతుందని నమ్మాలి. వారు మన యదార్థతపై ఆధారపడ్డారు. మనం అబద్ధం చెప్పటం లేదు. తమ గత పరిస్థితిని గూర్చి మరియు ప్రస్తుత పరిస్థితిని గూర్చి అబద్ధమాడే ప్రజలు భవిష్యత్తులో వారేం చేస్తారో అనే దాని గూర్చి మాట్లాడుటకు నమ్మదగినవారు కారు. వారికి యదార్థత కొరతగా వుంది. వారు తమ జీవితాన్ని " ఒకటిగా" కలిగిలేరు. ప్రజలకు సేవ చేయడానికి బదులు వారు ప్రజలను ఉపయోగించుకొనుటకు ఇష్టపడతారు. అదే విధముగా, మనం ప్రజలతో ఇంతకుముందు ఏమి జరిగిందో చెబితే, వారు మనం చెప్పేది సత్యమని నమ్ముతారు. మన అనుభవములో ఉన్న వాస్తవాలను బట్టి మన అవగాహన ప్రకారం అదే జరిగింది. పౌలు యదార్థముగా ప్రజలకు సేవజేసాడు (2 కొరింథీ. 12:14).

ఈ పాఠము యొక్క వాక్యభాగములో, అతని యదార్థత ప్రశ్నించబడింది. చేస్తామని చెప్పిన వాటిని ప్రజలు ఎల్లప్పుడూ చేయలేరు, కాని మనం ఎందుకు చేయలేక పోయామో తప్పక వివరించగలగాలి. చెప్పింది చేయకపోయినందుకు కొన్నిసార్లు మనం మన పాపాన్ని ఒప్పుకోవాలి. కృతజ్ఞతా పూర్వకంగా దేవుడు ఏది చేస్తాననిచెబుతాడో అది చేయగల సమర్థుడు;

కాబట్టి, మనం గనుక ఆయన సన్నిధిని స్వీకరిస్తే ఆయన క్రైస్తవులైన మనల్ని ఎల్లప్పుడూ ఆదరిస్తాడు (రోమా 4:20, 21). పౌలు తన మనస్సాక్షి ఇచ్చిన సాక్ష్యం ప్రకారం అతడు పాపం చేయలేదు. అయినప్పటికి, అతడు ఆదరించాలని కోరిన ప్రజల దృష్టిలో మంచి గుణంగల స్థాయిని అతడు నిర్వహించాల్సి వచ్చింది. ఈ పాఠం యొక్క వాక్య భాగంలో అతడు చేసింది ఇదే. యదార్థత అనేది మంచి గుణంలో ఒక లక్షణం; అయినా సరే, దేవుని గూర్చిన మరియు ఆయన సృష్టిని గూర్చిన సంబంధాలు మరియు అనుకూలమైన వైఖరి అనేవి కూడా లక్షణాలైయున్నాయి. ఈ వాక్య భాగంలో సంఘంతో తనకున్న సంబంధ సమస్యను గూర్చి కూడా పౌలు పని చేస్తాడు. ఇది తర్వాత పాఠములో చదువబడుతుంది.

పౌలు తాను పర్యటించాలనుకున్న ప్రణాళిక విఫలం కావడంలో అతడు మోసం చేసాడనే మాటను వ్యాపింపచేసిన కొంత మంది సంఘసభ్యులను బట్టి పౌలు తన మనసాక్షి యొక్క సాక్ష్యాన్ని గూర్చి చెప్పబడానికి ప్రేరేపించబడ్డాడు. మోసం చేసాడనే వార్తను వ్యాపింపజేయడంలో తెర వెనుక సాతాను మరియు వాడి పనివాళ్ళ హస్తం ఉందని మనం ఊహించగలం. కొంత మంది ఇలాంటి నిందను "అయితే ఏంటి" అనే స్వభావంతో కొట్టి పారేస్తారు. లేదా బహుశా పరిహసిస్తూ, "జీవితం అంటే అదే మరి, మేల్కో" అనవచ్చును. వాస్తవానికి, సాతాను హవ్వను మోసగించినప్పటి నుండి అబద్ధమాడటం అనేది లోక రాజ్యంలో సంస్కృతి అయిపోయింది (2 కొరింథీ. 11:3; ప్రకటన 12:19). ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించిన వెంటనే అబద్ధమాడే ఒక తర్కవిశిష్టత రూపమును వాడారు. అబద్ధమాడటం అనేది చాలా రూపాలలో వస్తుంది; మోసం మరియు వంచన అనేవి రెండుగా ఉన్నాయి. అబద్ధం అనేది సాతాను ప్రతిభయై వుంది. "వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుస రించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునైయున్నాడు" (యోహాను. 8:44) అని యేసు చెప్పాడు.

అబద్ధం ఆడటం అనేది "స్వభావం"లో ఒక పరిస్థితి. మన మనస్సాక్షిని పరిపక్వత కలిగి పనిచేయడాన్ని బట్టి మనపై పడిన అపరాధం నుండి ప్రాణాన్ని కాపాడుకోవటానికి మనకు తెలియకుండానే మనం చెప్పే వాటికి "హానికరం కాని అబద్ధాలు"గా పేరు పెడతాం (రోమా 2:14, 15). 2వ కొరింథీ పత్రికలోని ఒకటి మరియు రెండు అధ్యాయాలలో వివరించడిన సందర్భాన్ని సృష్టించడమే సంఘానికి వ్యతిరేకంగా సాతాను తలపెట్టే కార్యాలలో ఒక కార్యమైవుంది (2 కొరింథీ. 11:13-15). అబద్ధాన్ని ఆసరాగా చేసుకుని వారు "నిందించే ఆట"లో చేరిపోయారు. మనం చేయాలని తెలిసిన మంచిని క్రైస్తవులు ఎల్లప్పుడూ ఎన్నుకోరు అనే వాస్తవాన్ని స్వీకరించాలని పౌలు ముందు హెచ్చరికగా తెలియజేసాడు; కాబట్టి, మనం క్షమించబడినట్లుగా మనం క్షమించాల్సిన అవసరత ఉంది (2 కొరింథీ. 2:10, 11). మనం మన పాపాలను దైవచిత్తానుసారమైన దుఃఖములో ఒప్పుకొన్నట్లయితే, మనం కృప చేత రక్షించబడిన పాపులమైయున్నాం (1 యోహాను 1:7; 2 కొరింథీ. 7:9-11). మన వాక్య భాగం కొరకైన వివరణాత్మక వివరాల కోసం 2వ భాగంలో ఐదవ పాఠాన్ని చూడండి.

దేవుని బిడ్డగా మనకు దేవుని చేత ఇవ్వబడిన మహిమ కొరకైన అవసరతకు అబద్ధం అనేది ఎలా సంబంధించిందో మనం అర్థం చేసుకొనంత వరకూ ప్రజలెందుకు అబద్ధమాడతారో అనే విషయం పూర్తిగా అభినందించబడదు. మనకు మహిమలో కుమారత్వపు స్థాయి అవసరం, దీని కోసమే దేవుడు ప్రజలందరిని సృష్టించాడు. పాపం యొక్క నీచ దశ మన వ్యక్తిగత మహిమను అలాగే దేవుని పిల్లలుగా ఆయన కొరకైన మన మహిమను కొల్లగొడుతుంది. యేసు మన పాపపహారార్థ బలిగా అర్పించ బడటానికి ఇదే కారణం అయ్యింది. జంతు బలులు మార్పు చెందిన పాపుల మనస్సాక్షులను శుద్ధి చేయలేవు (హెబ్రీ. 10:1-4). అపరాధం ప్రజల మహిమను దొంగిలిస్తుంది; కాబట్టి, అబద్ధమాడటానికి పాపం యొక్క అపరాధం ప్రేరేపించే శక్తిగా ఉంది. ప్రజలు మహిమలేని వారుగా అంగీకరించబడటానికి సమస్యను కలిగియున్నారు; కాబట్టి, మన పాపమును గూర్చి మనకు మనం అబద్ధం చెప్పు కుంటాం మరియు ఇతరులకు అబద్ధం చెప్తాం. పౌలు తన బలహీనతలను గురించి అతిశయపడతానని చెప్పాడు, ఇది మనలో చాలా మందికి కష్టమే (2 కొరింథీ. 12:5). మన నుండి మన బలహీనతల్ని దాయడానికి ప్రయత్నిస్తాం. ఇదొక తీవ్రమైన మానసిక సమస్య. మరిన్ని వివరాల కోసం కార్ల్‌జంగ్ చేత వ్రాయబడిన "ది షాడో"ను గూగుల్‌లో చూడండి.

మన అంతరంగ పురుషుని కోసం మనం మహిమ, ఘనత మరియు సమాధానం కోరుకుంటాము. మనం సంతోషంగా ఉండే నిమిత్తం దేవుడు మనలో సృష్టించిన ఈ అవసరతల కోసం మనకు సంతృప్తి అవసరం, అయితే ఈ స్థితిలో కాలము మరియు స్థలములో అవి మన లక్ష్యాలైయున్నాయి (రోమా 2:7). విశ్వాస నిర్వచనంలో ఒక భాగమైన నిరీక్షణను మనం కలిగియున్నాం. పూర్తి సంతృప్తి తీర్పు దినమున వస్తుంది (రోమా 2:10). మన అవసరతలను సంతృప్తిపరచుకోవడానికి నేర్చుకునే సమయంలో మనం అభివృద్ధి పరచుకునే గుణమే దేవునితో నిత్యత్వం కోసం మనం పోగుచేసుకునే ధనమైయున్నది (మత్తయి 6:20). పవిత్రమైన మనస్సాక్షి కొరకైన పౌలు విన్నపాన్ని సంఘం స్వీకరించేలా ఈ పత్రికలో అతడు ఎక్కువ స్థలాన్ని ఎందుకు కేటాయించాడో అభినందించటానికి ఈ సంగతులు తప్పక అర్థం చేసుకోబడాలి.

పౌలు తాను చెప్పిన సమయానికి రాలేదనే వాస్తవానికి బదులు అతడు రెండు సంగతులపై అపరాధం లేని మనస్సాక్షిని కలిగియున్నట్లు చెప్పడం జరిగింది; ఆ రెండు సంగతులు -అతని పరిశుద్ధత మరియు అతని నిజాయితి. పద నిర్వచనాలలో "పరిశుద్ధత" అనే పదం గ్రీకు పదం

నుండి వచ్చిందని గమనించండి. దాని అర్థమేమిటంటే "తేటగా ఉన్న తలంపు" (singleness of intent). పౌలు తన పర్యటన జాబితాలో మార్పులు చేయలేదని అలాగే వారికి సేవ చేయడం తప్ప తన పరిచర్యలో ఏదీ చేయనని చెప్తున్నాడు. అతడు తన స్వంత లాభం కోసం "దేవుని వాక్యాన్ని కలిపిచెరప లేదు" చేయలేదు. అతడు ఒక ఉద్దేశాన్ని కలిగియున్నాడు. అదేమిటంటే, నశించుచున్నవారిని యేసు నామంలో రక్షించి వారికి సేవ చేయడమే. "కొండ మీద ప్రసంగం" అను నా మరో పుస్తకంలో 4వ భాగం, ఉపోద్ఘాతంలోని సంగ్రహణ క్రింద ఉంది. క్రియా విశేషణంగా పౌలు ఉపయోగించిన అదే గ్రీకు పదాన్ని యేసు ఉపయోగించాడు.

*ఒక నిష్కపటమైన కన్ను, లేదా మనస్సుకు విభిన్నంగా ద్విమనస్సు అనేది గుణం యొక్క లక్షణం. యేసు, క్రైస్తవ గుణాన్ని మనస్సునందు కలిగియున్నాడు. మరియు అది మన దైనందిన జీవితమందు వివిధ దశలలోను మరియు దేవునికి సేవ చేసే విషయాలలోను మన నీతిని సాధకము చేయునట్లు సంబంధించినదైయుంది. మూడో భాగంలో మన అభ్యాసమందు క్రైస్తవ గుణమనేది ఆయన అంశమై యుండెను.*

*"హప్లాస్" నుండి తర్జుమా చేయబడిన సులభమైన లేదా నిష్కపటమైన కన్ను అనేది మత్తయి 6:22లో మరియు లూకా 11:34లో ఒక నైతిక భావంలో వాడబడింది. మరింత వివరంగా అది కన్ను గూర్చి చెప్పబడింది; ఉద్దేశం యొక్క "ఏకత్వం" మనల్ని రెండు స్థలాల్లో నిధిని వెదకకుండా పని చేస్తుంది. మరియు ప్రతిఫలంగా విభేధించబడిన హృదయం కూడా రాదు. "హప్లాస్" అనేది N.I.V., N.A.S.B. లో సాధారణంగాను K.J.V. లో స్వేచ్ఛగాను అనువదింపబడింది. యాకోబు 1:5లో ఒకే ఉద్దేశం ఉన్న హృదయ నిష్కపటంతో స్వేచ్ఛగా దేవుడు జ్ఞానమును ఇవ్వడమనే తలంపును అది మోస్తుంది. "హప్లాస్" నుండి "హప్లోట్స్" తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే "స్వేచ్ఛగా ఇచ్చువాడు" (N.I.V) రోమా 12:8; 2 కొరింథీ. 11:3. "మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు." అలాగే 2 కొరింథీ. 8:2; 9:11, 13 లో స్వేచ్ఛను చూడండి. ఎఫెసీ. 6:5; కొలొస్స. 3:22లో "హప్లోస్" యొక్క ఉత్పన్న పదం "నిష్కాపట్యము"గా తర్జుమా చేయబడింది.*

*ఒకవేళ నిజంగా మత్తయి 6:22, 23 అనేది ఆరో అధ్యాయంలో యేసు బోధించిన ఇతర జీవ సూత్రాలకు ఆయన అన్వయించిన కేంద్రిత సూత్రము ఇదే గనుక అయితే, మనం జీవితాన్ని ఎలా చూస్తామో అనే దానిని గూర్చిన ఆయన సులభమైన పోలికలో ఆయన ఉద్దేశాన్ని మనం తెలుసుకోవాలి. మరియు భౌతిక/ఆత్మీయ వాస్తవికతలో మనం జీవించు విధానం మనం చేసే వాటిని ప్రభావితం చేస్తుంది. "హప్లాస్"ను అర్థం చేసుకోవాలంటే దాని వ్యతిరేకార్థాన్ని మనం పరిశీలించాలి - "డిప్లాస్." దీని అర్థం ఏమిటంటే రెట్టింపు (1 తిమోతి 5:17). ఘనత విషయంలో రెట్టింపు అనేది మంచిదే; అయిననూ, ఈ మాట "ద్విమనస్సు" గూర్చి మాట్లాడునప్పుడు అది బలహీన గుణాన్ని గూర్చి మాట్లాడుతుంది (యాకోబు 1:8).* సంగ్రహణ ముగింపు

యేసు చెప్పిన తేలికైన మాటలో హప్లాస్ అనే గ్రీకు పదాన్ని ఉపయోగించడమే ఈ సంగ్రహణను వాడటానికి కారణం:

*దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండిన యెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయ మైయుండును; నీలోనున్న వెలుగు చీకటియై యుండిన యెడల ఆ చీకటి యెంతో గొప్పది. మత్తయి 6:22, 23.*

ఈ విషయానికి ముగింపు ఏమిటంటే, ప్రజల్ని ఆదరించడానికి క్రైస్తవులు శ్రమనొందుతారు; అయినా సరే, 1 కొరింథీ. 13:1-3లో పౌలు చెప్పినట్లుగా, "ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను." యేసు ప్రకారం, ఒక వేళ నా కన్ను గనుక "తేటగా" లేనట్లయితే, నా జీవితం అంధకారమయంగా ఉంటుంది. కాబట్టి, క్రైస్తవులుగా మనం ఏం చేస్తామని చెప్పామో అది చేయకపోతే, మనం యదార్థతను కలిగియుండ బోము. "నేను చేస్తానని చెప్పిన దానిని నేనెందుకు చేయలేదు?" మన వాక్య భాగంలో జవాబు ఇవ్వడానికి పౌలు పని చేస్తున్న ప్రశ్న ఇదే. యదార్థతను నిర్వర్తించటం మరియు "పరువు పోగొట్టుకోవడం" మధ్య ఉన్న తేడాయే ఈ ప్రశ్నకు జవాబు. అతడొక వాగ్దానం చేసాడు. ఒకవేళ అతని వాగ్దానం లేదా మన వాగ్దానం పరిశుద్ధత మరియు నిజాయితి మీద ఆధారపడియుంటే, మనకు యదార్థత ఉన్నట్లే. మనం యేసు యొక్క వెలుగైయున్నాం మరియు అది జీవంలోనికి నడిపిస్తుందని యేసు చెప్పాడు (యోహాను 1:4). అపరాధం లేని మనస్సాక్షిగల క్రైస్తవులు మన ప్రభువైన యేసుక్రీస్తుకు సేవ చేయగలరు. మనకు తెలిసిన సరైన దానిని మనం చేస్తాం మరియు యేసు రక్తంలోని విశ్వాసం చేత నడుస్తాం గనుక మన అమాయకత్వానికి మరియు బలహీనతలకు సంబంధించి మనం నీతిమంతులముగా లెక్కించబడతాం (యాకోబు 4:17; 2 కొరింథీ. 5:21). ప్రతిఫలంగా, తమ స్వభావాన్ని గూర్చి అపరాధంగా భావించే క్రైస్తవులకు క్షమాపణ లేదు.

పవిత్రమైన మనస్సాక్షి కొరకైన పౌలు రెండో మాట ఏమిటంటే, "దేవుని నుండి వచ్చిన అతని నిష్కాపట్యం" (నిజాయితి). యేసు "పరిహాసమాడలేదు" అంటే ఆయన సరదాను కలిగించలేదని చెప్పడం కాదు, ఆయన కలిగించాడు. పౌలు చెప్పినట్లుగా, "మీరు చదువుకొని పూర్తిగా గ్రహించిన సంగుతులు తప్ప, మరేవియు మీకు వ్రాయుట లేదు" (2 కొరింథీ. 1:13). అతడు సంఘానికి మౌఖికంగా గాని వ్రాత పూర్వంగా గాని ఇచ్చిన సందేశాలలో ఏ విధమైన మరుగుపరచబడిన అర్థాలు లేవు. అతడు తన పరిచర్యను పారదర్శకంగా ఉంచాడు -ప్రత్యక్షముగా కనిపించేటట్లు ఉంచాడు. "మరియు మన ప్రభువైన యేసు యొక్క దినమందు మీరు మాకేలాగో, అలాగే మేము మీకును అతిశయకారణమై యుందుమని, మీరు కొంత మట్టుకు మమ్మును ఒప్పుకొనియున్నారు" (2 కొరింథీ. 1:14). దేవుడు వెలుగైయున్నాడు అనేది "దైవిక పవిత్రత" అనే దానికి పర్యాయపదం.

ఇతరుల కోసం శ్రమపడి వారిని ఆదరించాలని కోరే ప్రజలే క్రైస్తవులు - క్రీస్తువంటి వారు. “ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో అలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు” (1 యోహాను 2:6). ఈ విధంగా మనం ప్రేమగా మరాతాం. “ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను.. మనమాయన యందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము” (1 యోహాను 2:5, 6).

*ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.” 2 కొరింథీ. 7:1.*

క్రైస్తవులు ప్రకటించి బోధించే సువార్త, “క్రీస్తునందు అవును.” మనం “అవును, అవును”గాను మరియు “లేదు, లేదు” గాను ఉన్న ప్రజలమై దేవుణ్ని సేవించలేము. “అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు” (ప్రకటన 21:8).

## చర్చ కోసం ప్రశ్నలు

1. క్రొత్త నిబంధనలో ఒక పత్రికను మనం చదువుతుండగా చారిత్రాత్మక ఏర్పాటును మరియు పాత్రల మధ్య ఉన్న ఒత్తిడిని గ్రహించడం క్రైస్తవులకు ఎందుకని ప్రాముఖ్యం?
2. క్రైస్తవులకు దేవుడు “కనికరము చూపు తండ్రి సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు”గా ఉన్నాడనే వాస్తవం మన మీద కొన్ని నిర్దిష్టమైన బాధ్యతలను మోపుతుంది. దయచేసి ఒకటి పేర్కొనండి?
3. ఒక క్రైస్తవుడు తన శుద్ధ మనస్సాక్షిని గూర్చి అతిశయించే అవసరతతో “విస్తరింప బడటం”అనే పదం గత పాఠానికి ఎలా సంబంధించిందై ఉంటుంది?
4. మనుష్యులందరిలో పరిపక్వతగల మనస్సాక్షి పని చేసేలా కారణమయ్యింది ఏమిటి?
5. యదార్థత అంటే అర్థం ఏంటో వివరించండి?
6. పౌలు 2వ కొరింథీ పత్రికను వ్రాయడానికి కొంత సమయానికి ముందు అకయలో ఉన్న సంఘాలను దర్శిస్తానని అనుకున్నాడు. అతడు చేస్తానని చెప్పిన దానిని అతడు చేయలేదు. సంఘాలతో తన మంచి గుణం యొక్క స్థాయిని నిర్వహించటానికి అతడు ఏం చేయాల్సివుంది?
7. యేసు ప్రకారం సాతాను స్వభావం ఏమిటి?
8. అబద్ధమాడటాన్ని గూర్చి సాధారణంగా లోకం ఏం భావిస్తుంది?
9. ప్రజలు వారు ఎవరితో అయితే అబద్ధం చెప్పాలనుకుంటున్నారో వారిని బాధ పెట్టాలనే ఉద్దేశం లేకుండానే కొన్ని పరిస్థితులలో ఎందుకు అబద్ధం చెప్తారు?
10. పౌలు తన శుద్ధ మనస్సాక్షిని గూర్చిన తన మాటను ఆధారం చేసుకున్న లక్షణాలు రెండింటిని పేర్కొనండి?
11. “తేటగా నున్న కన్ను”గా తర్జుమా చేయబడిన “హప్లొస్” అనే గ్రీకు పదాన్ని యేసు ఉపయోగించడటం అనేది పౌలు సంఘాలతో తనకున్న సంబంధాలు పరిశుద్ధత (హోప్లొటెస్)లో ఉన్నాయని చెప్పినదానికి ప్రాముఖ్యతను ఎలా కల్పించింది?
12. సేవ చేయడానికి ప్రయత్నించే క్రైస్తవులుగా మనం యదార్థతను కలిగియున్నామని ప్రజలు నమ్మటం ఎందుకని ప్రాముఖ్యం?
13. ఒక క్రైస్తవునిగా అతను గాని ఆమె గాని ఒకరిని ఆ సమయంలో కలుస్తానని చెప్పి కలవడంలో విఫలమైతే, ఆ వ్యక్తితో తమకున్న మంచి గుణం యొక్క స్థాయిని నిర్వహించటానికి ఏం చేయాల్సి వుంది?
14. క్రైస్తవుల పారదర్శక జీవితాలను జీవించే దాని కోసం ఉన్న అవసరతకు సంబంధించి పౌలు తన శుద్ధ మనస్సాక్షిని గూర్చి అతిశయించడం కోసం చెప్పిన “రెండవ మాట”ను వివరించండి?
15. ఒక అబద్ధికుడు అబద్ధికులను ఎందుకని అభినందించడు?
16. అబద్ధికులు దేవుని నిత్యరాజ్యాన్ని స్వతంత్రించుకుంటారనేది ఎందుకని కారణం లేనిది?